తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
శనివారం
05 ఏప్రిల్ 2025
పేజీలు : 8
Follow :

## నిరుపేదలందరికీ పూర్తిస్థాయిలో

# ఆహార భద్రతను కల్పిస్తాం

**దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ : మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**




**నల్గొండ బ్యూరో,ఏప్రిల్ 4,జనంసాక్షి** దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికి పూర్తి స్థాయిలో ఆహార భద్రత కల్పించేందుకే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రవేశపెట్టామని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.దేశ చరిత్రలోనే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చరిత్రాత్మక ఘట్టంగా నిలిచి పోతుందని ఆయన చెప్పారు. అటువంటి ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ప్రజలను, ప్రజాప్రతినిధులందరిని భాగస్వామ్యం చెయ్యాలని ఆయన అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఆయన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతకుమారితో కలసి జిల్లాకలెక్టర్లు, మంత్రులు,ప్రజాప్రతినిధులతో హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ పథకంలో 80శాతానికిపై, చిలుకు, బడుగుబలహీన, దళిత, గిరిజన, మైనార్టీ ప్రజలు లబ్ది పొందనున్నారని,సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి ప్రజలనుండి, విస్తృతమైన, ఆదరణలభించడం ఆనందదాయకమన్నారు.ఇప్పటికే కొన్ని జిల్లాల్లో 99 శాతం మేర పూర్తి కాగా మరొకొన్ని జిల్లాల్లో పంపిణీని వేగవంతం చేస్తున్నారన్నారు.అదే సమయంలో అధికారులు పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేయాలని,బియ్యం సరఫరాకు సరిపడా రవాణా వసతి కల్పించేలా మిగతా 2లో

### శాంతి భద్రతల పరిరక్షణకు

## ప్రతి ఒక్కరు సహకరించాలి

**ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే.. ప్రజా భరోసా..**

**శాంతికి బంధం కలిగించే వారిపై. రౌడీ షీట్. పిడి యాక్ట్ నమోదు చేస్తాం..**

**అక్రమాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటాం: జిల్లా ఎస్పీ. కే నరసింహా..**







**తుంగతుర్తి ఏప్రిల్ 4 (జనంసాక్షి)** గ్రామాల్లో ఉన్న ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే ప్రజా భరోసా కార్యక్రమాన్ని చేపట్టి గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు తమ పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ కే నరసింహ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ను డి.ఎస్.పి పార్థసారధితో కలిసి సందర్శించారు. ఈ మేరకు నూతనంగా నిర్మితమవుతున్న పోలీస్ స్టేషన్ ను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా ప్రతి సర్కిల్లో ప్రతి బుధవారం ఒక గ్రామాన్ని ఎంచుకొని ప్రజల సమస్యలను పరిష్కరించి సత్వర న్యాయం అందే విధంగా తమ పోలీస్ శాఖ కృషి చేస్తుందన్నారు. గ్రామంలో చెడు ప్రవర్తన కలిగి ఉన్న వారిని గుర్తించి వారికి కౌన్సిలింగ్ లేదా బైండోవర్ ద్వారా వారిలో మార్పు వచ్చే విధంగా చూస్తామన్నారు అవసరమైతే వారి మిగతా 2లో

# ఏ ప్రభుత్వాలున్నా ఈ సన్న బియ్యం పథకాన్ని రద్దు చేయలేరు

**పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించాం**

**తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటాం**

**ఎన్నికలలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని విడతలవారీగా అమలు చేస్తాం : దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**



**పి.ఏ.పల్లి, ఏప్రిల్ 04 (జనంసాక్షి):** నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలోని పి.ఏ.పల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ దుకాణాల వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్,అధికారులతో కలిసి ప్రారంభించి,లబ్ధిదారులకు స్వయంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం చేరాలన్న చారిత్రాత్మక పథకానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు అని అన్నారు. ఉగాది,రంజాన్ పండుగల శుభ సందర్భంగా పేదవారికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం అందజేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు.

రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మందికి ఆరు కిలోల సన్నబియ్యం అందజేస్తాం.అందుకు ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చయినా ప్రభుత్వం భరిస్తుంది.ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం అని అన్నారు.ఏ ప్రభుత్వాలున్నా ఈ సన్న బియ్యం పథకాన్ని రద్దు చేయలేరు అని,ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం,ప్రతి పేదవాడి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న దృఢ సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించాం.పేదలు దొడ్డు బియ్యం తినలేరు అని పీడీఎస్ బియ్యాన్ని మిల్లర్లు, దళారులు రీసైక్లింగ్ చేస్తున్నారు.ఈ నేపథ్యంలోనే ప్రతి పేదవారి ఇంట ప్రతిరోజూ పండుగ జరగాలన్న ఆలోచనతో,పేద వారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించాం.భూమి కోసం,భుక్తి కోసం,విముక్తి కోసం పోరాటాలను నిర్మించిన వీరుల గడ్డ నల్గొండ,దేవరకొండ ప్రాంతం చైతన్యానికి, పోరాటాలకు మారుపేరు అని అన్నారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూర్య హాస్పిటల్ ఎండి డాక్టర్ పాల్వాయి మిగతా2లో



### చేనేత కార్మికుల

## ఉసురు తీయొద్దు

**కాంగ్రెస్ ప్రభుత్వం కులవృత్తులపై చిన్న చూపు చూస్తుంది**

**చేనేత మగ్గాలను సందర్శించిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్**

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 4 (జనంసాక్షి):** చేనేత కార్మికులకు చేయూత నిచ్చిచ్చేందుకు కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ కార్యక్రమాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం రద్దుచేయడం వల్ల చేనేత కార్మికులు బతకలేని స్థితి దాపురించిందని రాష్ట్ర మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినవన్నీ అమలు చేసి వారికి మరింత మేలు చేయాలి గాని, ఉన్న స్కీంలను రద్దు చేసి చేనేత కార్మికుల ఉసురు తీయొద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతుల మాదిరిగానే రెండు లక్షల రుణ మాఫీ వెంటనే అమలు చేయాలని కోరారు. శుక్రవారం రాష్ట్ర కల్లు గీత మిగతా 2లో



## ఏ ప్రభుత్వాలున్నా ఈ సన్న బియ్యం పథకాన్ని రద్దు చేయలేరు

వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీపీలు తేర సత్యనారాయణ రెడ్డి,వంగాల ప్రతాప్ రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ తేర మణిపాల్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మాధవి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోడియా నాయక్,సీనియర్ నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,డిటిసిఎస్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్,డి ఎల్ పి ఓ శంకర్ నాయక్,హౌసింగ్ పీడీ రాజ్ కుమార్,తహసీల్దార్ శ్రీనివాస్ రావు,ఎంపీడీవో చంద్రమౌళి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనపురం శంకర్, పల్లె సత్యనారాయణ,గోర్ల శ్రీనివాస్ యాదవ్,పోతెం సహదేవుడు,నాగేష్,అన్వేష్,శ్రీరామ్ నాయక్,డీలర్ శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలి

ప్రవర్తనలో మార్పు రాకపోతే రౌడీ షీట్ తెరవడంతో పాటు పీడీ యాక్ట్ నమోదు చేస్తామని అన్నారు. గ్రామంలో శాంతికి. విఘాతం కలిగించే వారితో పాటు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిపై తమ పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి ఉందని అన్నారు ముఖ్యంగా అక్రమ ఇసుక రవాణా అక్రమంగా పిడిఎస్ బియ్యం రవాణా బెట్టింగు .డ్రగ్స్. సైబర్ నేరాల పై ప్రత్యేక దృష్టి సారించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు ప్రతి గ్రామ చరిత్ర పోలీసు రికార్డుల్లో నమోదు చేయబడి ఉంటుంది. ప్రతి వ్యక్తి చట్టానికి లోబడి నడుచుకోవాలి అని అన్నారు పౌరులు చట్టానికి లోబడి నడుచుకోవాలని, క్షణికావేశం, సంతోషం కోసం నేరాలకు పాల్పడి జీవితాలను జైలు పాలు చేసుకోవద్దని, అన్నారు ప్రజలు సైబర్ నేరాల పట్ల, యువత గంజాయి, డ్రగ్స్ పట్ల ఒక అప్రమత్తంగా ఉండాలని, ప్రతి గ్రామ చరిత్ర పోలీసు రికార్డుల్లో నమోదు చేయబడి ఉంటుందని, గ్రామంలో ఏమైనా చెడు సంఘటనలు పోలీస్ స్టేషన్లో నమోదైతే వారి జీవితాలు అంధకారంగా మారుతాయి అని అన్నారు పోలీసులు ప్రజల భద్రత, రక్షణ కోసం పనిచేస్తారని, పోలీసు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అనంతరం రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై క్రాంతి కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## హిల్ కాలనీలోని సంఘమిత్ర-2 పునః ప్రారంభించాలి..

### మాజీ కౌన్సిలర్ మంగత నాయక్

**నాగార్జునసాగర్,ఏప్రిల్ 04(జనంసాక్షి)**



నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని ఒకటో వార్డులో గతంలో నెలకొల్పబడిన సంఘమిత్రను పునః ప్రారంభించాలని ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ రమావత్ మంగత నాయక్ సన్న బియ్యం పంపిణీ కార్యమానికి ప్రారంభించడానికి వచ్చిన మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి ని కోరారు. అనంతరం మాట్లాడుతూ ఒకటో వార్డునుండి సంఘమిత్ర కు కిలోమీటర్ దూరం కావడంతో మహిళలు వృద్ధులు ఇబ్బంది లకు గురవుతున్నారని గతంలో ఉన్న సంఘమిత్ర పాత భవ నాన్ని పునః ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తేవాలి.

## చేనేత కార్మికుల ఉసురు తీయొద్దు



కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవి కుమార్ తో కలిసి భూదాన్ పోచంపల్లి పట్టణంలో పలు చేనేత కార్మికుల గృహాలను సందర్శించి, మగ్గాల పనితీరును, చేనేత కార్మికుల స్థితిగతులను వారితో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సంక్షేభంలో కొరకు పోతున్న చేనేతను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో కులవృత్తులను పూర్తిగా నిర్వీర్యం పరుస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. నూతన ప్రభుత్వం వచ్చాక మత్స్యకారులకు అందించాల్సిన చాప పిల్లలు అందించకపోవడంతో వారికి అదనపు భారం పడి పూర్తిస్థాయిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వంలో చేనేత కార్మికులకు నూలుపై అందించే సబ్సిడీని పూర్తిగా తొలగించడం సరికాదని ఆయన అన్నారు. గీత కార్మికులకు ప్రమాద బీమా 10 లక్షల రూపాయలు ఇస్తానని చెప్పి ఇంతవరకు అమలు చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ కుల వృత్తులపై చూపుతుంది చిన్నచూపుని ఆయన విమర్శించారు. చేనేత కార్మికుల పూర్తిస్థాయిలో ఆదుకోవడంతోపాటు నేతన్న పొదుపు పథకాన్ని వెంటనే ప్రారంభించి వారికి ప్రోత్సాహకాలు అందించే విధంగా చేనేత వస్త్రాల కొనుగోలు టెస్కో ద్వారా చేపట్టి వారికి మార్కెట్ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి పురపాలక మాజీ వైస్ చైర్మన్ బత్కా లింగస్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి గునిగంటి మల్లేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి చిలువేరు బాల నరసింహ, యువజన నాయకులు చింతకింది కిరణ్, సీతా శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

### స్పందన డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫేర్ వెల్ డే సెలబ్రేషన్స్

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):

విద్యార్థులు తాము అనుకున్న ఉన్నత లక్ష్యాలను సాధించే వరకు విశ్రమించవద్దని జిల్లా కేంద్రంలోని స్పందన డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ తీకుల్ల శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ బాల్తు సైదారావు అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని జీవివి ఫంక్షన్ హాల్ లో స్పందన డిగ్రీ కళాశాల ఫైనలియర్ స్టూడెంట్స్ కు వీడ్కోలు పలుకుతూ ఫేర్ వెల్ డే సెలబ్రేషన్స్ ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుతూ తల్లిదండ్రులకు, గురువులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించేలా ప్రణాళికలను రూపొందించుకొని ముందుకు సాగాలన్నారు.తమ కళాశాలలో చదివిన విద్యార్థులు వివిధ రంగాలలో ఉన్నత స్థానంలో ఉన్నారని అన్నారు.అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ వేడుకలలో కళాశాల డైరెక్టర్లు పులి అచ్యుతరామ శర్మ, టీ.వేణుగోపాల్, శ్రీనివాసరెడ్డి, నాగిరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం

### కర్నాటి లింగారెడ్డి

**నాగార్జునసాగర్,ఏప్రిల్ 04 (జనంసాక్షి)**

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ మరియు పైలాన్ కాలనీలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా పేద ప్రజలకు సన్న బియ్యాన్ని ఇచ్చేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూనుకుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల 85 లక్షల మంది లబ్ధిదారులకు ఒక కోటి 81 లక్షల 676 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబంలోని సభ్యునికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని అన్నారు. సన్న బియ్యం ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి నియోజకవర్గ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మంగత నాయక్,కాంగ్రెస్ నాయకులు నాగరాజు,చిన్ని,జంగయ్య,వేణు,బాలాజీ,సోషల్ మీడియా కన్వీనర్ మద్దాల భాను,ఖాసి,పెద్దులు తదితరులున్నారు.

## నిరుపేదలందరికీ పూర్తిస్థాయిలో ఆహార భద్రతను కల్పిస్తాం

చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అంతే కాక సన్నబియ్యం లబ్ధిదారుల ఇండ్లలో లబ్ధిదారులతో కలసి ప్రజాప్రతినిధులు భోజనం చెయ్యాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మారుమూల ప్రాంతాల్లోకీ తీసుకు పోవడంలో అధికారులు,ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని అన్నారు.అదే సమయంలో సన్న బియ్యం పంపిణీలో అవకతవకలకు ఆస్కారం లేకుండా చూడాలని ఆదేశించారు.అవకతవకలకు పాల్పడ్డట్లు తెలిస్తే ఉపేక్షించేది లేదని,చర్యలు కఠినంగా ఉంటాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. సంవత్సరానికి13,000 వేల కోట్ల వ్యయంతో 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్నిపేదప్రజలందరికీ అందిస్తున్నామన్నారు.అంతే గాకుండా అర్హులైననిరుపేదలందరికి త్వరలోనే తెల్ల రేషన్ కార్డుల మంజూరు ఉంటుందని ఆయన ప్రకటించారు. బి.పి.ఎల్, కుటుంబాలకు అందించే తెల్ల రేషన్ కార్డులు త్రివర్ణములో ఏ.పి.ఎల్ కుటుంబాలకు అందించే కార్డులు గ్రీన్ కలర్ లో రూపొందించ బడుతున్నాయన్నారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు అయ్యే నాటికి 89.73 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉండగా 2.81 లక్షల మంది లబ్ధిదారులు నమోదు అయ్యి ఉన్నారని ఆయన గుర్తుచేశారు.గడిచిన పదేళ్ళ పాలనలో కేవలం 49,479 కార్డులు మాత్రమే మంజూరు చేశారని ఆయన అన్నారు.పైగా కొత్తగా సభ్యులను నమోదు చేసే ప్రక్రియను నిర్లక్ష్యం చేయడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని ఆయన విమర్శించారు.ఈ నేపథ్యంలో కొత్త రేషన్ కార్డులు మంజూరు




చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం మేరకు 30 లక్షల కొత్త కార్డుల మంజూరు ఉంటుందని తద్వారా కోటి పది లక్షల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం అందిస్తామని ఆయన తెలిపారు.ఈ వీడియో కాన్ఫిడెన్స్ కు జిల్లా నుండి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అదనపు కలెక్టర్ జై శ్రీనివాస్ జిల్లా పౌరసరఫరాల ఇన్చార్జి కర్రీ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

### మంచినీటి ఎద్దడి లేకుండా 6 కోట్ల 75 లక్షలతో

## బృహత్తర కార్యక్రమం: ఎమ్మెల్యే జారే





**చంద్రుగొండ, ఏప్రిల్ 4 (జనంసాక్షి):** వేసవి దృష్ట్యా అశ్వారావుపేట నియోజకవర్గంలో అన్ని మండలాలలో ఇందిర జల బాట పథకం ద్వారా మంచినీటి ఎద్దడి లేకుండా ఆరు కోట్ల 75 లక్షల రూపాయలతో బృహత్తర కార్యక్ర మాన్ని చేపట్టినట్లు అశ్వరావుపేట ఎమ్మెల్యే గారి ఆదినారాయణ తెలిపార. చంద్రుగొండ అంబేద్కర్ నగర్ లో ఇటీవల గ్రామస్తులు మంచినీటి సమస్య ఉన్నదని ఎమ్మెల్యే జారి ఆదినారాయణ దృష్టికి తీసుకువెళ్లారు. చెప్పింది తడువుగా ఎమ్మెల్యే జారే శుక్రవారం మంచినీటి బోరు ఏర్పాటుకు శంకుస్థాపన చేపట్టి బోరు వేసే పనులను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరా జల బాట పథకం లో భాగంగా మంచినీటి సమస్య ఎక్కడ ఉన్నా తన దృష్టికి వచ్చిన వెంటనే దానిని పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు వెంటనే చర్యలు చేపడతారన్నారు. నియోజకవర్గంలో ఎక్కడైనా మంచినీటి సమస్య ఉంటే అక్కడ బోరు వేసి వేసవిలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేస్తానన్నారు. బోర్ వేసిన ప్రాంతంలో నీరు పడకపోతే సమీపంలోని రైతు పొలాల్లో వేసిన బోరు నుంచి నీటిని తీసుకునేందుకు రూ 5,000 నెలకు చెల్లించి సమస్య జటిలం కాకుండా చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దారం గోవింద్ రెడ్డి ,నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, భోజ్యనాయక్, ఫజల్ భక్ష్ ,మహేష్, సారేపల్లి శేఖర్, బడుగు శంకర్, సయ్యద్ రసూల్, కిరణ్ రెడ్డి, సంక శంకర్, కేశ బోయిన నరసింహారావు, బుంగ శ్రీను, బడుగు కృష్ణవేణి, ఇస్లావత్ రుక్మిణి, ఆలకుంట రాందాస్, తదితరులు పాల్గొన్నారు.



### రైతులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని

## సద్వినియోగం చేసుకోవాలి

**చింతకాని సహకార సంఘం అధ్యక్షులు : కొండపల్లి శేఖర్ రెడ్డి**

**చింతకాని , ఏప్రిల్ 04 (జనంసాక్షి)** చింతకాని మండల కేంద్రంలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మార్క్ ఫెడ్ డిఎం సునీత, తహసిల్దార్ కూరపాటి అనంతరాజుతో కలిసి చింతకాని సహకార సంఘం అధ్యక్షులు కొండపల్లి శేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండపల్లి శేఖర్ రెడ్డి మాట్లాడు తూ రైతులు దళారులను నమ్మి మోసపోకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని, రైతులు తమ మొక్కజొన్న పంట మార్కెఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలో విక్రయించి క్వింటాకు రూ.2225 మద్దతు ధర పొందాలని, తేమ శాతం 14 మించి ఉండకూడదని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మానస,సహకార సంఘం, ఉపాధ్యక్షులు మాదినేని రవి , డైరెక్టర్లు కిలారు మనోహర్ బాబు, నన్నక కోటయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్లు కొప్పుల గోవిందరావు తూము కోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, సహకార సంఘం సీఈవో ఎం శ్రీనివాసరావు సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## బార్ సెక్రటరీగా బొల్లెపల్లి కుమార్



**భువనగిరి కలెక్టరేట్ , ఏప్రిల్ 4 (జనంసాక్షి)** ఉత్కంఠ భరితంగా సాగిన బార్ అసోసియేషన్ ఎన్నికలల్లో, బల్లేపల్లి కుమార్ ఘన విజయం సాధించారు. శుక్రవారం భువనగిరి టులో బార్ అసోసి యేషన్ ఎన్నిక లు నిర్వహిం చారు. పట్టణంలోని ప్రముఖులు న్యాయవాదులు ఇతర రంగాల వారు శుభాకాంక్షలు తెలిపారు.

**బాల్యం నుంచే ఉద్యమాల దిట్ట**

**సమస్యలు పరిష్కరించే ప్రజా ప్రతినిధిగా కుమార్**

ఉద్యమ పోరాట పాఠాలు చిన్నతనం నుంచే నేర్చుకున్నారు . కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగాభూమిలేని పేదలకు భూమి పంచాలని,భూ పోరాటాలు చేసి, కార్మికులకు కనీస వేతనం అమలు కై ఎన్నో పోరాటాలతో తనదైన గుర్తింపు సొంతం చేసుకున్నాడు. తను చదువుతున్న కాలంలోనే పేద విద్యార్థుల కోసం మెస్ చార్జీలు,స్కాలర్షిప్, నిరుద్యోగ వంటి పోరాటాల తో అన్ని రంగాల వర్గాల వారి సత్సంబంధాలతో కలిసిమెలిసి ఉద్యమాలు నడిపించే ఘనత కుమార్ ప్రత్యేకత. యువత కోసం,ఉద్యోగాలు ఇవ్వాలని అనేక పోరాటాలు చేస్తూ. మండలంలోని అనాజిపురం గ్రామ సర్పంచిగా ఉన్న సమయంలో ఎందరికో పేద ప్రజలకు వితంతువు,రేషన్ కార్డులు,పెన్షన్లు మంజూరు చేయించారు. అన్ని రంగాలలో ఉన్న ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో,లక్ష్యం వైపు అడుగులు వేస్తూ,సమస్య వచ్చిందంటే పరిష్కరించే వరకు పట్టు వదలని విక్రమార్కుడు బొల్లెపల్లి కుమార్. చిన్నతనంలోనే వార్డు మెంబర్ నుంచి గ్రామ చరిత్రలోనే సిపిఎం పార్టీ మొట్టమొదటి సర్పంచ్ , అంచలంచెలుగా ఎదుగుతూ , నేడు భువనగిరి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలలో భారీ మెజార్టీతో బార్ సెక్రెటరీ గా డాక్టర్. బొల్లెపల్లి కుమార్ ఎన్నికైన సందర్భంగా ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.



## శ్రీ కోదండ రామస్వామి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న మంత్రి తుమ్మల,ఎమ్మెల్యే జారె

**దమ్మపేట ఏప్రిల్ 4 (జనంసాక్షి):** దమ్మపేట మండలం గొర్రెగుట్ట గ్రామంలో కోదండ రామాలయంలో నూతనంగా కోదండ రామస్వామి విగ్రహ ప్రతిష్టా మహెూత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆలయకమిటీ, గ్రామస్తుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిధిలుగా రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావుతో అశ్వరావుపేట నియోజక వర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ సతీ సమేతంగా ప్రత్యేక పూజాకార్యక్రమంలో పాల్గొన్నారు.ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు సాదర స్వాగతం పలుకుతూ ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



### ఉచిత శిక్షణ తరగతులను

## సద్వినియోగం చేసుకోవాలి




**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ, సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మహిళలు స్వయం ఉపాధి పొందుటకు నిర్వహించే ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతు లను సద్వి నియోగం చేసుకోవాలని జిల్లా చెస్ అసోస యేషన్ అధ్యక్షులు గందూరి కృపాకర్ తెలిపారు. స్వామి రామానందతీర్థ గ్రామీణ సంస్థ, సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ సంయుక్త సేవా ఆధ్వర్యంలో ఈ నెల 5న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో గల మణి డెంటల్ హాస్పిటల్ ప్రక్కన గల శ్రీభగవాన్ ఆయుర్వేదిక్ బిల్డింగ్ లో మహిళలకు టైలరింగ్, ఎంబ్రాయిడరీ, జర్దోసి,మగ్గం వర్క్ ఉచిత శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ఉచిత శిక్షణ తరగతులను సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాలకు కళ్యాణ్ సెల్ నెంబర్ 9618062848, కుక్కడపుబిక్షం సెల్ నెంబర్ 9032341944 ను సంప్రదించవచ్చని తెలిపారు.

## అమ్మవారి ఆలయం వద్దవేలం పాటల నిర్వహణ



**కనగల్లు. ఏప్రిల్ 4 (జనంసాక్షి):** ధర్వేశిపురం (పర్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయం వద్ద సంవత్సరం కాలం పాటు దుకాణములను అమ్ముకొనుటకుగాను శుక్రవారం ఆలయ ఆవరణలో అధికారులు టెండర్ల ద్వారా వేలం పాటలను నిర్వహించారు. వాహనములకు బొట్టు పెట్టుకునే హక్కు కు పాట నిర్వహించగా ధర్వేశిపురం గ్రామవాసి కే వెంకటమ్మ ఆరు లక్షల 90 వేల రూపాయలకు పాడి పాటను దక్కించుకుంది. కొబ్బరి చిప్పలు సేకరణ కోసం పాటలు నిర్వహించగా త్రిపురారం గ్రామవాసి కే సాంబయ్య 5 లక్షల 50 వేలకు పాడి పాటలు సొంతం చేసుకున్నాడు. తలనీలాలు, చీరలు, ఒడి బియ్యం లకు పాటలు నిర్వహించగా సరైన పాట రానందున వాయిదా వేస్తున్నట్లు ఆలయ చైర్మన్ చి దేటి వెంకటరెడ్డి, ఈవో జయరామయ్యలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు శంకర్ రెడ్డి, రాజు, నరేష్, బాబు , కొత్త మాసు ప్రభాకర్ రాయల వెంకన్న సిబ్బంది జినుకుంట్ల చంద్రయ్య నాగేశ్వరరావు, రాజయ్య, ఉపేందర్ రెడ్డి, ఆంజనేయులు, శ్రీకర్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి



**కనగల్లు. ఏప్రిల్ 4 (జనం సాక్షి)** జి ఎడవల్లి గ్రామవాసి టిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు నకిరేకంటి వెంకటేష్ గౌడ్ చిన్నారులకు నూతన పట్టు వస్త్ర అలంకరణ మహెూత్సవం కార్యక్రమం ఎన్వికె ఫంక్షన్ హాల్ లో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డిలు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. వారి వెంట టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# పేద ప్రజలకు ఉచిత సన్న బియ్యం పంపిణీ చరిత్రాత్మకం

**దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**కాంగ్రెస్ ప్రభుత్వంలో 57 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం**

**త్వరలో యంగ్ ఇండియా గురుకుల పాఠశాల, జూనియర్ కాలేజ్, ఆర్టిఐ కార్యాలయం**

**రాష్ట్రంలో 3.10 కోట్ల మంది ప్రజలకు ఉచిత సన్న బియ్యం**

**అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు సన్నబియ్యం అందజేస్తాం**

**30 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ**



**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 4 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకాన్ని కొండమల్లేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రారంభించి లబ్ధిదారులకు స్వయంగా ఉచిత సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలో15 లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. పేద ప్రజలకు సన్నబియ్యాన్ని ఇవ్వడం చరిత్రాత్మకం అన్నారు. ఉచిత సన్న బియ్యంతో పాటు త్వరలో నిత్యవసర సరుకులు కూడా అందిస్తామన్నారు. ప్రజా ప్రభుత్వంలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ముందుకు పోతామన్నారు. ప్రజా ప్రభుత్వంలో సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే కాంగ్రెస్ లక్ష్యం అన్నారు. రాష్ట్రంలో 3.10 కోట్ల మందికి సన్న బియ్యం అందించినట్లు తెలిపారు. గతంలో దశాబ్దకాలంగా బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క పేదవాడికి రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 57 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు. ఒకవైపు అభివృద్ధి మరోవైపు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నా తమ ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమాలు ప్రతిపక్ష పార్టీలు చేస్తున్నాయని ఆరోపించారు. పేద ప్రజలతో పాటు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు సన్నబియ్యం అందజేయున్నట్లు తెలిపారు. ఎంతో వేగంగా అభివృద్ధి చెందుతున్న కొండమల్లేపల్లి మండలంలో త్వరలో యంగ్ ఇండియా గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల, ఆర్టిఐ కార్యాలయం త్వరలో మండలానికి వస్తాయన్నారు. కొండమల్లేపల్లి పట్టణంతో పాటు మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామన్నారు. ఉచిత సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఎ సిరాజ్ ఖాన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపిపిలు దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, మేకల శ్రీనివాస్ యాదవ్, గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్, ఎంపిడిఓ బాలరాజు రెడ్డి, తహసీల్దార్ ఎండి అన్వర్ హుస్సేన్, డిప్యూటీ తహసిల్దార్ ప్రశాంత్, డిప్యూటీ తహసిల్దార్ సివిల్ సప్లై హన్మంతు శ్రీనివాస్ గౌడ్, ఆర్ఐ శ్రీనివాస్, ఉట్కూరి వేమన్ రెడ్డి, బొడ్డుపల్లి సైదులు, ఖైసర్ ఖాన్, పసునూరి యుగేందర్ రెడ్డి, కాసర్ల వెంకటేశ్వర్లు, కుంభం శ్రీనివాస్ గౌడ్, గంధం సురేష్, రేషన్ డీలర్ల సంఘం డివిజన్ అధ్యక్షుడు శంకర్ నాయక్, మండల అధ్యక్షుడు అమృతా రెడ్డి, రేషన్ డీలర్స్ కమలా పాండు నాయక్, విజయ్, శివయ్య, వివిధ శాఖల మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి రాజకీయ దిగ్గజ నేత దాయం విక్రం రెడ్డి మృతి

- **గ్రామంలో నెలకొన్న విషాదఛాయలు..**
- **సుదీర్ఘకాలం సర్పంచ్ గా పనిచేసిన వైనం..**
- **గ్రామాభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన విక్రమ్ రెడ్డి..**



**తుంగతుర్తి ఏప్రిల్ 4 (జనంసాక్షి)**
తుంగతుర్తి నియోజకవర్గంలో డాయం రాజిరెడ్డి .దాయం విక్రమ్ రెడ్డి పేర్లు తెలియని వారు ఎవరు ఉండరు. అందులో దాయము రాజిరెడ్డి సిపిఐ పార్టీలో కీలక బాధ్యతలు వహిస్తూ తెలంగాణ సాయుధ పోరాటంలో నైజాం నవాబుకు వ్యతిరేకంగా ఈ ప్రాంతంలో అలుపెరుగని పోరాటం చేసిన స్వాతంత్ర సమరయోధుడు రాజిరెడ్డి కుమారుడే దాయమ్ విక్రమ్ రెడ్డి(73) ఆయన ఇటీవల అడారోగ్యానికి గురై శుక్రవారం మరణించాడు దీంతో వెంపటి గ్రామంలో తీవ్ర విషాదఛాయలు నెలకొన్నాయి. తుంగతుర్తి మండలం తో పాటు నియోజకవర్గంలో రాజకీయంలో తనదైన ముద్రను వేసిన విక్రం రెడ్డి మండలంతో పాటు వెంపటి గ్రామంలో మొదటి తరం రాజకీయ నేతలతో కలిసి ఎర్రజెండా పార్టీలో చైతన్య పూరిత రాజకీయాలను సాగించిన విక్రమ్ రెడ్డి రాజకీయల్లో తన దైన శైలిలో ముద్రవేశారు. 50 సంవత్సరాల సుదీర్ఘ తన రాజకీయ జీవితంలో ఎన్నో అడుగులను ఆటుపోట్లను ఎదుర్కొన్నాడు. మొదట్లో సిపిఐ పార్టీలో చురుకుగా పనిచేసే అనంతరం సంకినేని వెంకటేశ్వరరావుకు ప్రధాన అనుచరుడిగా తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్గా పనిచేసి మార్కెట్ ను అభివృద్ధి పథంలో నడిపించాడు వెంపటి గ్రామములో ఏకధాటిగా సుదీర్ఘకాలం సర్పంచ్ గా కొనసాగడమే కాకుండా గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశాడు వెంపటి గ్రామంలోని కొత్త ఎస్సీ కాలనీ ఏర్పాటు తో భాగంగా గ్రామంలో మౌలిక సమస్యల సాధన కోసం ప్రజలందరినీ ఏకతాటిపైకి తెచ్చి గ్రామాభివృద్ధికి విశేష సేవలందించాడు.. అప్పటి శాసనసభ్యులు మోతుపల్లి నర్సింలతో కొట్లాడి మరి కొత్త ఎస్సీ కాలనీ రూపాంతరం చెందడానికి దళితులు ఆత్మగౌరంతో తలెత్తుకొని తిరగడానికి ఎంతో కృషి చేశారు. కాలనీ ఏర్పాటు చేయడమే కాకుండా ఎక్కడ లేని విధంగా ప్రతి వీధి వీధి సిసి రోడ్లు దళితుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. ఒక వెంపటి గ్రామమే కాకుండా చుట్టుపక్కల ఉన్న తండాల అభివృద్ధికి శాయ శక్తుల కృషి చేశారు. రజాకారులను ఎదిరించి పోరాడిన కుటుంబం నుండి భీమిరెడ్డి వారసత్వం పొందిన వ్యక్తిగా ఎంతోమంది గుండెల్లో నిలిచారు. తగనంతరం రాజకీయాల్లో మార్పుల ఫలితంగా సిపిఐ పార్టీ నుండి టిడిపి, బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలలో పనిచేస్తూ ప్రజా ప్రతినిధులు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తే వెంటనే ఎదిరించే తత్వం ఆయనది. ఏ పార్టీలో ఉన్న తనదైన ముద్ర వేస్తూ నిరంతరం శ్రామికుడిలా పనిచేశారు. వెంపటి గ్రామంలో నవీన యువజన సంఘం ఏర్పాటు చేసి కబడ్డీ క్రీడలకు వన్నె తెచ్చారు. అదేవిధంగా ఎంతో మంది పేద గ్రామీణ క్రీడాకారులు ఎదగడానికి విక్రమ్ రెడ్డి ఏర్పాటు చేసిన యువజన సంఘం దోహద పడింది. అదేవిధంగా మండలంలోని మొట్టమొదటిసారిగా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు అనేక పుస్తకాలను అందుబాటులో ఉంచిన మహనీయుడు. అలాంటి వ్యక్తి నేడు అస్తమించడంతో వెంపటి గ్రామం పూర్తిగా శోకసముద్రంలో మునిగిపోయింది.



# స్మార్ట్ కిడ్జ్‌లో సంబురంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**జాతీయ సైన్స్, మ్యాథ్స్, రంగోత్సవ్ విజేతలకు బహుమతుల ప్రధానం**

**ఖమ్మం, ఏప్రిల్ 4, (జనంసాక్షి) :**
స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శుక్రవారం ఐదో తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు సంబురంగా నిర్వహించారు. పాఠశాలలో ఐదవ తరగతి పూర్తిచేసిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను అందజేశారు. నర్సరీ తరగతి నుంచి 5వ తరగతి వరకు గత ఎనిమిది సంవత్సరాలుగా తమ పాఠశాలలో విద్యను అభ్యసించి ఐదవ సంపూర్ణ విద్యాభ్యాసాన్ని ముగించుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ ఉత్సవంలో సాంప్రదాయ సిద్ధంగా పట్టాలను అందించారు . ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ తమ పాఠశాల నిర్వహించిన దశాబ్ద కాలంలో విద్యార్థులకు బాల్య విద్యాభ్యాసాన్ని శతాబ్ది కాలం గుర్తుండేలా విద్యార్థులను ఆల్ రౌండర్లుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. తమ పాఠశాలలో నర్సరీలో చేరి ప్రస్తుతం ఐదవ తరగతి విద్యాభ్యాసాన్ని ముగించుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను నిర్వహించడం వారికి చిరస్థాయిలో గుర్తుండేలా చేస్తున్నదని పేర్కొన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు అన్ని రకాల విద్యను, సహ పాఠ్యాంశాల్లో నిష్ణాతులుగా తీర్చిదిద్దడానికి ప్రత్యేక విద్యా ప్రణాళికతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం జాతీయ సైన్స్, మ్యాథ్స్ ఒలంపియాడులో ప్రతిభ చూపిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లను పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య అందజేశారు. రంగోత్సవ్ సెకండ్ లెవెల్ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.

# నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాల వద్దకు తీసుకురావాలి..

**కనగల్లు. ఏప్రిల్ 4 (జనంసాక్షి)**
తాలు, మట్టి, చెత్త లేకుండా తూర్పారబట్టిన నాణ్యమైన ధాన్యాన్ని ఐకెపి కేంద్రాల వద్దకు తెచ్చి రైతులు ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరను పొందాలని డిఆర్డిఏ పిడి ఎర్రబెల్లి శేఖర్ రెడ్డి కోరారు. మండలంలోని తేల కంటి గూడెం, తిమ్మన్నగూడెం, ఎస్ లింగోటం, చెట్ల చెన్నారం గ్రామాలలో మహిళ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన శుక్రవారం అధికారులతో కలిసి ప్రారంభించారు. సందర్భంగా పిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను రాజకీయాలకు తావివ్వకుండా నిర్వాహకులు నిస్వార్థంగా తమ బాధ్యతలను నిర్వహించాలని తెలిపారు. రైతుల యొక్క వివరాలను క్రమం తప్పకుండా రిజిస్టర్లు నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో తాసిల్దార్ పద్మ, ఏ ఆర్ ఐ మర్రి యాదగిరి, ఏపీఎం సంకు హరి, సిసి విజయలక్ష్మి, సి ఆర్ పి జానకి, మాజీ సర్పంచులు బోగారి రాంబాబు, పోచమల్ల లింగయ్య, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.



# సన్నబియ్యం పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి





**కల్లూరు ఏప్రిల్ 04 (జనంసాక్షి)**
సన్నబియ్యం పథకం పేదలకు ఒక వరం లాంటిదని ఈ పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి తాసిల్దార్ పులి సాంబశివుడు ప్రజలను కోరారు. పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సన్నబియ్యం పథకాన్ని శుక్రవారం కల్లూరు మండల పరిధిలోని చంద్రుపట్ల, లింగాల, వచ్యానాయక్ తండ, కప్పల బంధం, కల్లూరు లోని అంబేద్కర్ నగర్లో గల రేషన్ షాప్ నంబర్ శ్రీ తదితర గ్రామాల్లోని రేషన్ దుకాణాల్లో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి తాసిల్దార్ పులి సాంబశివుడు రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం రేషన్ షాపుల ద్వార సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టి ఉచితంగా సన్న బియ్యం అందిస్తూ పేదల జీవితాల్లో సంతోషాన్ని నింపారని పేర్కొన్నారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామాల్లో ప్రజలకు తెలియజేయాలని కోరారు.తెల్ల రేషన్ కార్డులు కలిగిన పేద మధ్యతరగతి కుటుంబాలకు రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్న సన్న బియ్యం పథకం పేద ప్రజలకు ప్రభుత్వం కల్పించిన మంచి అవకాశం అని తాసిల్దార్ పులి సాంబశివుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆర్ ఐ సుజాత, సిబ్బంది రమేష్ మండలరేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నాయకులు రేషన్ డీలర్లు గుడిద బిక్షం బాబు, జిల్లెల్ల భాస్కర్ రెడ్డి, మెరుగు యాలాద్రి, తాటి వెంకటేశ్వర్లు, ఏపూరి మురళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు సత్యంబాబు, జిల్లెల్ల కృష్ణారెడ్డి, లక్కిరెడ్డి గోపిరెడ్డి,కాటమనేని బాబురావు, లింగన్న బోయిన పుల్లారావు, దేవరపల్లి మంగపతి రావు, దేవరపల్లి శ్రీను, బానోత్ పంతులు, యాస శ్రీకాంత్, దామాల రాజు ,బొల్లం ఉపేందర్, ఏసుబాబు, ప్రవీణ్.పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీరామనవమి సందర్భంగా కవి సమ్మేళనం

**కోదాడ,జనంసాక్షి:**
నల్లగొండ సమీపంలోని చెరువుగట్టు శ్రీ శ్రీ సోమనాథేశ్వర విజ్ఞాన పీఠం ట్రస్ట్లో ఈ నెల 6న కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు సమన్వయకర్త ఎస్ లింగమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ రామలింగేశ్వర శర్మ గారి సౌజన్యంతో సిలువేరు సాహితీ కళాపీఠం వారిచే నిర్వహించే కవి సమ్మేళనంలో డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, రఘువీర్ ప్రతాప్ తో పాటు ఉభయ రాష్ట్రాల నుండి 70 మంది కవులు హాజరవుతున్నట్లు, తెలిపారు. ఈ కార్యక్రమంలో ఔత్సాహికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.







# విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే టాలెంటోత్సవ్

**సిటీ హైస్కూల్ లో ఘనంగా టాలెంటోత్సవ్**

**వివిధ ప్రదర్శనలతో అలరించిన విద్యార్థులు**

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను,సృజనాత్మకతను వెలికి తీసి వారిని మరింత ప్రోత్సహించేందుకే సిటీ హైస్కూల్ లో టాలెంటోత్సవ్ ను నిర్వహించినట్లు సిటీ విద్యా సంస్థల చైర్మన్ ఆర్.ప్రకాష్ రెడ్డి తెలిపారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలోని సిటీ హైస్కూల్ లో టాలెంటోత్సవ్ ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు.విద్యార్థి దశ నుంచే స్వీయ క్రమ శిక్షణ కలిగి ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చని అన్నారు.విద్యార్థుల వినూత్న ఆలోచనలను ప్రోత్సహిస్తూ, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేలా తమ పాఠశాలలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు తమ ప్రతిభను చాటేందుకు టాలెంటోత్సవ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు.ఈ వేడుకలలో విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.ఈ కార్యక్రమంలో సిటీ హైస్కూల్ పాఠశాల ప్రిన్సిపాల్ మురళీధర్, సిటీ ఎలైట్ స్కూల్ ప్రిన్సిపాల్ వి.కిరణ్ కుమార్, న్యూ విజన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ సుకృతా రెడ్డి, ఉపాధ్యాయులు,సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఆర్మీకి ఎంపికైన యువకుడికి సన్మానం

పి.ఏ.పల్లి,ఏప్రిల్ 04 (జనంసాక్షి)
పి.ఏ.పల్లి మండలం చింతల్ తండ గ్రామ పంచాయతీ పరిధిలో ఇండియన్ ఆర్మీకి ఎంపికైన రమావత్ మోహన్ ను గ్రామస్తుల ఆధ్వర్యంలో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇరిగి గణేష్, అంగన్వాడి టీచర్ రమావత్ జ్యోతి,ఆయా నీలా,మాజీ ఎంపిటిసి రమావత్ లాలూ,రాగ్యా నాయక్, దేవుజీ,హనుమా,హుస్సేన్,రాంబాబు, రంగా,సర్దార్,కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎస్ఎల్ కె టాలెంట్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ నగర్ లో గల ఎస్ఎల్ కె టాలెంట్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ లగిశెట్టి త్యాగరాజు, ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు.ఈ వేడుకలలో భాగంగా చిన్నారుల వేషధారణలు, నృత్యాలు అలరించాయి.ముఖ్య అతిథులుగా ఆర్ కెఎల్ కె కాలేజీ చైర్మన్ అంగిరేకుల నాగార్జున, ఎస్ఎల్ కె చైర్మన్ సుంకరి నరేష్, ప్రత్యేక అతిథులుగా మాజీ వార్డు కౌన్సిలర్ సుంకరి రమేష్ అరుణ, న్యూసిటీ సెంట్రల్ స్కూల్ కరస్పాండెంట్ ఆర్.శ్రీనివాస్ నాయుడు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ ఆఫ్ ఆక్స్ఫర్డ్లో ఘనంగా మొదటి వార్షికోత్సవం

**నాగార్జునసాగర్,ఏప్రిల్ 04(జనంసాక్షి)**
నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని ఆక్స్ఫర్డ్ పాఠశాలలో శుక్రవారంనాడు మొదటి వార్షికో త్సవాన్ని ఘనంగా నిర్వహించారు.పాఠశాల మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులందరి సమక్షంలో నృత్యాలు, నాటకాలు, మరియు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఏ.శివకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే విలువలతో కూడిన విద్య ముఖ్యమని, విద్యార్థులు సంస్కృతి సంప్రదాయాలను తెలుసుకోవాలన్నారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు.ఆరవ తరగతి నుంచి ఐఐటి, నీట్ పరీక్షలకు బేసిక్ క్లాసులు నిర్వహిస్తున్నామని, లీడ్ ప్రోగ్రాం తో విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ నకుల్ రావు మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివే విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించేలా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు .అనంతరం సంస్కృతిక కార్యక్రమాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ బి. ప్రసాద్, జి.సుబ్బారావు, ముబీన్, పాషా, కే. శంకర్ ఉపాధ్యాయులు కే.రాజ్యం, రజియా, బ్యాలా రాణి, సంతోషి, లక్ష్మీ కమల, గిరిజ, స్నేహలత, సంయోజిత, అనూష, ప్రియాంక, శ్వేత, హేమలత, ప్రేమ్ చంద్, వెంకటేశ్వర్లు కరాటే మాస్టర్ రఘు, పర్వతనేని నాగేశ్వరరావు,పెదబాబు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.







### బోటనీ బాలాజీ స్కూల్లో 10వ తరగతి విద్యార్థుల

# వీడ్కోలు సమావేశం

**దమ్మపేట ఏప్రిల్ 4 (జనంసాక్షి):**
దమ్మపేట మండల కేంద్రంలోని బొటని బాలాజీ స్కూల్ నందు పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడుకోలు సమావేశం పాఠశాల ప్రిన్సిపల్ వై. అనంతరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలలో గడిపిన క్షణాలను ఉపాధ్యాయులతో ప్రేమగా మెలిగిన అనుభూతులను గుర్తుతెచ్చుకొని పాఠశాలను విడిచి వెళుతున్నందుకు భావోద్వేగానికి లోనై కన్నీటి పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరస్పాండెంట్ నర్సన్, డైరెక్టర్ బాలాజీ హాజరయ్యారు. అనంతరం ప్రిన్సిపల్ వై అనంతరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ చూపాలని మరే ఇతర వ్యసనాలకు బానిసలు కాకూడదని పట్టుదల కృషి ఉంటే విజయమే వారి కాళ్ల వద్దకు వస్తుందని కన్న తల్లిదండ్రులకు చదువు నేర్పిన గురువులకు వారిచ్చే గొప్ప బహుమతి విద్యార్థుల విజయమేనని తెలిపారు. విద్యార్థులు గురువులు పట్ల భక్తిశ్రద్ధలతో అంకితభావం కలిగి ఉండాలని విద్యార్థులకు చిన్న వయసులో తల్లిదండ్రులు మొదటి ఉపాధ్యాయులని పాఠశాలకు వచ్చిన తరువాత ఉపాధ్యాయులు వారికి రెండో తల్లిదండ్రులని కనుక తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవిస్తూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. అనంతరం చిన్నారులు ఆటపాటలతో అందరిని అలరిస్తూ వీడ్కోలు సమావేశాన్ని విజయవంతంగా ముగించుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# మేకల నాగిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ కోటిరెడ్డి

**గుర్రంపోడు ఏప్రిల్ 04 (జనంసాక్షి):**
గుర్రంపోడు మండల పరిధిలోని వద్దిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల నాగిరెడ్డి ఇటీవల అకాల మరణం చెందాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి వద్దిరెడ్డిగూడెం గ్రామంలోని మేకల నాగిరెడ్డి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. మేకల నాగిరెడ్డి మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి, చింత రెడ్డి యాదగిరి రెడ్డి, రాజేష్ రెడ్డి, కూనూరు సైదిరెడ్డి, వేముల యాదయ్య, మేకల కోటిరెడ్డి, శ్రీరాములు, ఆవుల కుమార్, వద్దిరెడ్డి లక్ష్మారెడ్డి, షేక్ అమీర్, వంగూరి మహేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠినచర్యలు

### ఎస్ ఐ నాగభిక్షం

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 04 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠినచర్యలు తప్పవని ఎస్సై నాగభిక్షం హెచ్చరించారు. గురువారం రాత్రి బూర్గంపహాడ్ మండలంలోని సారపాక ప్రధాన రహదారిపై వాహన తనిఖీలు నిర్వహించి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు చేశారు. ప్రతి వాహనదారుడి వాహనపత్రాలను పరిశీలించి పత్రాలు లేని వాహనదారులకు జరిమానాలు విధించారు. వాహన నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించి వాహనం నడపాలని, త్రిబుల్ రైడింగ్ చేస్తే చర్యలు ఉంటాయన్నారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇస్తే ఏదైనా జరగరానిది జరిగితే బాధ్యులైన వారిపై కూడా చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## సైబర్ నేరాలు గంజాయి డ్రగ్స్ బెట్టింగ్ల పై

# యువత దూరంగా ఉండాలి..

### పాలకుర్తి శ్రీకాంత్.. సాంస్కృతిక సారధి టీం లీడర్ ..

**తుంగతుర్తి ఏప్రిల్ 4 (జనంసాక్షి)**
సైబర్ నేరాలు గంజాయి డ్రగ్స్ బెట్టింగ్ యాప్ లపై యువత దూరంగా ఉండాలని సాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం నూతనకల్ మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామంలో సంక్షేమ పథకాలతో పాటు డ్రగ్స్ సైబర్ నేరాలపై కళాజాత ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడు వ్యసనాల వల్ల యువత జీవితాలు అగమ్య గోచరంగా తయారవుతాయని అన్నారు యువతకు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలు బెట్టింగ్ యాపులకు గురై జీవితాలను ఆగం చేసుకోవద్దని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం వంటి కార్యక్రమాలను ప్రభుత్వ సంక్షేమ పథకాలను యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, సాంస్కృతిక సారధి కళాబృందం సభ్యులు ఈర్ల సైదులు. గడ్డం ఉదయ్. వెన్నెల నాగరాజు. మాగి శంకర్. పాక ఉపేందర్. మేడిపల్లి వేణు. మద్దిరాల మంజుల. సిరిపంగి రాధ. నెమ్మాది స్రవంతి. పోతరాజు శిరీష. గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

## శ్రీరామనవమి కి ముమ్మరంగా

# పారిశుధ్య పనులు

### పనులు పర్యవేక్షించిన డీఎల్పీవో సుధీర్

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 04 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- రేపు జరగనున్న శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణాన్ని పురస్కరించుకొని బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామ పంచాయితీ ఈవో కంది మహేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు చేపట్టారు. సారపాక- భద్రాచలం గోదావరి బ్రిడ్జి వద్ద రోడ్డుకు మధ్యలో ఏర్పాటు చేసిన మొక్కలను శుభ్రం చేయించడంతో పాటు చుట్టుపక్కల చెత్తాచెదారం లేకుండా పంచాయతీ సిబ్బందిచే తొలగించారు. ఈ పనులను డీఎల్పీవో సుధీర్, ఈవో మహేష్ తో కలిసి పరిశీలించి ఎక్కడా కూడా చెత్తలేకుండా శుభ్రంగా ఉంచాలని, బ్లీచింగ్ చల్లించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.




# పేరుకే ఆదర్శం.. సమస్యలతో సతమతం

- వసతుల లేమితో కొట్టుమిట్టాడుతున్న మర్రిగూడ ఆదర్శ పాఠశాల
- ప్రభుత్వం నుంచి వచ్చే నిధులలో భారీ అక్రమాలు
- పిఎంసి నిధులు దుర్వినియోగం... ప్రిన్సిపల్ పై విచారణ చేపట్టాలి

**మర్రిగూడ, ఏప్రిల్ 4 (జనంసాక్షి)**
పేరుకే ఆదర్శం... సమస్యలతో సతమతం, నిరుపేద విద్యార్థులు చదివే పాఠశాలపై అధికారుల చిన్నచూపు, పేదవాడికి అందని నాణ్యమైన విద్య,పాలకులు వేదికలపై ప్రగల్బాలు ప్రకటిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అవి అమలు కాక పేద విద్యార్థులకు మెరుగైన వసతులు, విద్య అందని ద్రాక్షగా మారుతుంది. మర్రిగూడ మండల కేంద్రం లోని శుక్రవారం మోడల్ స్కూల్ ను తెలంగాణ ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి పిఆర్ఆర్ పౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగరావు మరియు మునుగోడు నియోజకవర్గ విద్యార్థి ఉద్యమ నాయకుడు మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు లు సందర్శించారు, ఈ సందర్భంగా శుక్రవారం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా అభివృద్ధి కోసం విద్యార్థులకు నాన్యమైన విద్యను అందించాలనే లక్ష్యం తో అనేక నిధులను వెచ్చించి కాలిగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి తోడు పాటును అందిస్తుంటే ఇక్కడ మాత్రం నిధులు సక్రమంగా ఖర్చు చేయకుండా బ్యాంక్ ఖాతా సాకుతో గత ఏడాది నిధులను వెనుకకు మళ్లించి ఈ ఏడాది వచ్చిన నిధులను ఖర్చు చేయకుండా సోద్యం చూస్తున్న ప్రిన్సిపాల్ శివ స్వరూప రాణి పై విద్యా శాఖ ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, పాఠశాలలో తరగతి గధులకు కిటికీలు లేవు విద్యార్థిని విద్యార్థులు బాత్రమ్స్ కు వెళ్లాలంటే వెంటిలేషన్ లేకపోవడం కోతుల భయం తో ఒకరిని ఒకరు తోడు తీసుకపోయే పరిస్థితి దాపురించ్చిందని అదేవిదంగా కేర్ టెకర్ లేకపోవడం తో విద్యార్థినులకు ఏదైనా సమస్య జరిగితే బయటకు వచ్చి ఇతరుల ను సహాయాన్ని ఆసుపత్రి కి వెళ్లే దౌర్భాగ్య పరిస్థితి నెలకొన్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు, మోడల్ స్కూల్ ప్రారంభించినప్పటి నుండి ఎంత ప్రిన్సిపల్ మారిన మా విద్యార్థుల తల రాతలు మారడం లేదు దీనికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రిన్సిపాల్ వైపల్యామా లేక పర్యవేక్షించే విద్యా శాఖ అధికారుల నిర్లక్ష్యమా అని కారకులు ఎవరని అన్నారు, పాఠశాలాలో వికలాంగులైన విద్యార్థిని విద్యార్థులు ఉంటే వారిని ప్రోత్సాహిస్తూ అందరితో సమానంగా ఉండే విదంగా నిర్వహణ కార్యక్రమాలు శూన్యం మహిళా విద్యార్థినుల చైతన్య పరిచే కార్యక్రమాల ఉండవు విద్య తో పాటు విద్యార్థిని విద్యార్థులకు వారి నైపుణ్యతను బట్టి నిర్వహించే క్రీడలు అంతత మాత్రమైతే సాంస్కృతిక రంగం డ్రాయింగ్ వంటివి ఇప్పటికి





ప్రదర్శించిన దాకలాలు చూడలే ఇప్పటికైనా విద్యా శాఖ ఉన్నత అధికారులు తక్షణమే విచారణ చర్యలు చేపట్టి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మా మోడల్ స్కూల్ ను ఆదర్శ పాఠశాల అని చెప్పుకోవడానికే పరిమితం కాకుండా విద్యార్థులకు విజ్ఞానం నింపి ఆదర్శం గ తీర్చి దిద్దుతారని అధికారులను కోరారు లేని పక్షం లో విద్యార్థులు మరియు తల్లిదండ్రులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హేచ్చరుంచారు, ఈ కార్యక్రమంలో మహేందర్, కర్నాటి శివ గౌడ్, రాము మరియు విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి మందు తాగిన వ్యక్తి మృతి



**ఆళ్లపల్లి ఏప్రిల్04( జనంసాక్షి)** గడ్డి మందు తాగిన వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సై రతీష్ తెలిపిన వివరాల ప్రకారం... కొమరం నరసింహారావు(37) మద్యం మత్తులో ఇంటికి రాగా భార్య మందలించడంతో మనస్తాపం చెంది. వ్యవసాయ నిమిత్తం తీసుకొచ్చిన గడ్డి మందు గురువారం ఉదయం 10:00 సమయంలో సేవించాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన కొత్తగూడెం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సుమారు శుక్రవారం ఉదయం 2:30 నిమిషాలకు మృతి చెందినట్లుగా తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇల్లందు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నప్పుడు ఎస్సై తెలిపారు. మృతునికి ఇద్దరు కూతుర్లు , కుమారుడు ఉన్నారు.

## తీర్థాల,మారెమ్మ తల్లి ఆలయాలకు నూతన కమిటీలు

### ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఉత్తర్వులు

**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 04 (జనం సాక్షి)** ఖమ్మం రూరల్ మండలం లోని తీర్థాల సంగమేశ్వర స్వామి ఆలయం, ఏదులాపురం మున్సిపాలిటీ రెడ్డిపల్లిలోని మారెమ్మ తల్లి ఆలయానికి నూతన కమిటీలను నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఉత్తర్వులు జారీచేశారు. మంత్రి పొంగులేటి సూచన మేరకు ఈ కమిటీ ఎంపిక ప్రక్రియ జరిగింది. సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా భూక్యా రావోజీ, సభ్యులుగా బోజెడ్ల లలితమ్మ, బందారు నాగేశ్వరరావు, మాలోతు వెంకటేశ్వర్లు, సింగిరెడ్డి బాస్ రెడ్డి, మద్దెల ఉప్పలయ్య, భూక్యా సేవియాను నియమించారు. మారెమ్మ తల్లి ఆలయ చైర్మన్ గా తిప్పిరెడ్డి వీరారెడ్డి, సభ్యులుగా కుసుమ రాజారాములు, నాగండ్ల ఉపేందర్, భట్టు చలమయ్య, చీకటి శ్రీనివాస రావు, వీర్ల వెంకటేష్, అజ్మీర వెంకన్న, కందుల అబ్బిరెడ్డి, బాణోతు భాస్కర్, బి. కమలమ్మ, కీర్తి లక్ష్మీనారాయణ, దండి రామారావును ఎంపిక చేశారు. ఏడాది పాటు వీరు పదవిలో కొనసాగుతారు. తమ పై నమ్మకంతో ఆలయ కమిటీలో చోటు కల్పించిన మంత్రి పొంగులేటికి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు

**కారేపల్లి, ఏప్రిల్04(జనంసాక్షి) :** కారేపల్లి సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం, మొక్కజొన్న ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు సొసైటీ అధ్యక్షులు దుగ్గినేని శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మద్దతు కల్పించాలని లక్ష్యంతో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. కారేపల్లి మండలంలో సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలుకు విశ్వనాధపల్లి, సీతారాంపురం కేంద్రాలను ఏర్పాటు చేయటం జరుగుతుందని, మొక్కజన్న కొనుగోలుకు మాధారం కేంద్రాన్ని ప్రారంభించటం జరుగుతుందన్నారు. వరి సన్నరకం క్వింటా రూ. 2320, మొక్కజన్న క్వింటా రూ. 2225 లను కొనుగోలు చేయటం జరుగుతుందన్నారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సొసైటీలో రుణాలు తీసుకున్న రైతులు తప్పని సరిగా సకాలంలో వడ్డీలు చెల్లించి రెన్యూవల్ చేసుకోవాలని కోరారు. సకాలంలో రుణాల రెన్యూవల్ చేసుకున్న రైతులకు 3 శాతం వడ్డీ రాయితీని ప్రభుత్వం ఇస్తుందన్నారు. బాకాయిలు పడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయన్నారు. రైతులు సొసైటీ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## కలెక్టర్‌ను కలిసిన నూతన డిపో మేనేజర్













**భువనగిరి కలెక్టరేట్ , ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** కలెక్టర్ హనుమంతరావు ను, బదిలీపై వచ్చిన టిఎస్ ఆర్టీసీ నూతన డి ఎం సిహెచ్ మురళి కృష్ణ , మర్యాదపూర్వకంగా శాలువాతో కలిసి సత్కరించారు. యాదగిరిగుట్ట దేవస్థానం ఈవో భాస్కరరావు, యాదాద్రి భువనగిరి జిల్లా డిటిఓ ఆనంద్ ఏసీపీ రమేష్ కుమార్, యాదగిరిగుట్ట పట్టణ, ట్రాఫిక్ సిఐల ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవము



**లక్ష్మీదేవిపల్లి ఏప్రిల్ 04 (జనంసాక్షి)** మండలం లోని హేమచంద్రపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ ము శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథి గా పాల్గొన్న జిల్లా విద్యా శాఖ అధికారి వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. సమాజ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతో పాటు వినయం, విధేయత, సంస్కారం, మానవతా విలువలను కూడా నేర్పించాలన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి విద్యనభ్యసించి తమ తల్లిదండ్రులకు తమ ప్రాంతానికి మంచి పేరు తీసు కురావాలన్నారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించా లని, క్రీడల్లో రాణించడం వల్ల విద్య ఉద్యోగాల్లో వారికి మొదటి ప్రాధాన్యం లభిస్తుంద న్నారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమం లు అందరిని ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారి పి కృష్ణయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ శ్రీనివాస్, గ్రామ పెద్దలు కల్లోజి శ్రీనివాస్, గొట్టిపాటి వెంకటేశ్వర రావు, చావల పురుషోత్తం, చంద్రగిరి హరికృష్ణ,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.






## శ్రీసీతారాముల కల్యాణానికి ఆహ్వానం

### ఎమ్మెల్యే పాయంకు ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయకమిటీ

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 04 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో కొలువైన రామాలయంలో శ్రీరామనవమి రోజు నిర్వహించే కళ్యాణానికి హాజరుకావాలని ఆలయకమిటీ బాధ్యులు శుక్రవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును ఆయన నివాసంలో కలిసి ఆహ్వానించారు. తప్పకుండా కల్యాణానికి రావాలని కోరగా స్పందించిన ఎమ్మెల్యే ఖచ్చితంగా వస్తానని చెప్పినట్లు బాధ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజ్జం వెంకటేశ్వరరెడ్డి, మొండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, ఎడమకంటి పిచ్చిరెడ్డి, పాలెం లక్ష్మిరెడ్డి, కాటం వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారి కల్యాణానికి అంకురార్పణ



**బూర్గంపహాడ్ ఏప్రిల్ 04 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెంలో కొలువైన శ్రీసీతారామ చంద్రస్వామి ఆలయంలో ఆదివారం జరగనున్న కల్యాణంలో భాగంగా శుక్రవారం అంకురార్పణ కార్యక్రమం నిర్వహించారు. తెల్లవారుజామున 4 గంటలకు పసుపుకొట్టె కార్యక్రమాన్ని మహిళా భక్తులు ప్రారంభించారు. సాయంత్రం శాంతిహోమం, మహాసుదర్శన హోమం ఆలయ ప్రధాన అర్చకులు మురళీకృష్ణమాచార్యులు, వేదపండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ బాధ్యులు, గ్రామపెద్దలు, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ జన్మదిన వేడుకలు



**బూర్గంపహాడ్ ఏప్రిల్ 04 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం కృష్ణసాగర్ గ్రామంలో జాతీయ మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ జన్మదిన వేడుకలను జాతీయ మాల మహానాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు దివ్య ఆధ్వర్యంలో స్వీట్స్ పంచి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ మాల మహానాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు దివ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నేత అద్దంకి దయాకర్ భవిష్యత్తులో ఎన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, ఉన్నతమైన శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాయపూడి నిర్మల, బెజ్జం రాణి, ఎలిజాల కళ, ఎలిజాల అగ్ని, అంతోటి నిర్మల, అంతోటి నందిని, భూదేవి, మల్ల రామచందర్, మోత్కూరు లక్ష్మి, అంతోటి సూరి, అంతోటి పూజ, అంతోటి లీల, బోడ కృష్ణ, రాయపూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్స్ దొంగతనాలకు పాల్పడుతూ ముగ్గురు నిందితులు అరెస్ట్

**వీరి వద్ద నుండి 24మోటార్ సైకిల్ స్వాధీనం**

**వీటి విలువ రు.18,20,00,సెల్ ఫోన్ లు స్వాధీనం**

**వివరాలు వెల్లడించిన ఎస్పీ : శరత్ చంద్ర పవార్**





**నల్గొండ బ్యూరో,ఏప్రిల్ 4,జనం సాక్షి**

మోటార్ సైకిల్స్ దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసివారి వద్ద నుండి 24మోటార్ సైకిల్ లను,3 సెల్ ఫోన్లను స్వాధీన పరుచుకున్నారు. వీటి విలువ రూ.18,20,000 చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ వెల్లడించారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.ఈ మధ్య కాలములో నకిరేకల్ పట్టణ పరిధిలలో మోటర్ సైకిళ్ళ వరుస దొంగతనాలు జరుగుతున్నందున ఎస్.పి.శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి పర్యవేక్షణలో నకిరేకల్ సి.ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి గురువారం నకరేకల్ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ రాజ శేఖర్,యస్.ఐ లచ్చి రెడ్డి,సిబ్బంది శ్రీను,సురేష్, శ్రీకాంత్,వెంకటేశ్వర్లు లు 100 డయల్ సిబ్బంది తో నకరేకల్ టౌన్ లోని ఇందిరా గాంధి బొమ్మ చౌరాస్తా వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఆ సమయం లో ఒక ప్యాషన్ ప్రో మోటార్ సైకిల్ టీస్ 05 ఈపి 6553 నెంబర్ గల దాని మీద పాలడుగు అశోక్ ఇంకో నెంబర్ ప్లేట్ లేని స్ప్లెండర్ ప్లస్ మోటార్ సైకిల్ మీద ఇద్దరు వ్యక్తులు తిప్పర్తి రోడ్ వైపు నుండి వస్తుండగా,అట్టి రెండు మోటార్ సైకిల్లను ఆపి డాక్యుమెంట్లు,లైసెన్స్ లను అడగగా,వారి వద్ద ఇలాంటి డాక్యుమెంట్స్ లేనందున, మొదట మోటార్ సైకిల్ ను ఈ చలనా చెక్ చేయగా,ఇట్టి నెంబర్ గ్లామర్ మోటార్ సైకిల్ ది గా ఉండడంతో, బైక్ వేరే,నెంబర్ వేరే వుండగా అనుమానం వచ్చి వారిని విచారించగా అట్టి మోటార్ సైకిల్ నడుపుచున్న వ్యక్తి పాలడుగు అశోక్ తాను అట్టి మోటార్ సైకిల్ ను నకరేకల్ లో దొంగతనం చేసాడని,అట్టి మోటార్ సైకిల్ కు వున్న టీఎస్-05- ఈటి-3097 నెంబర్ ప్లేట్ ను తీసి వేసి తన వద్ద వున్న ఫ్యాషన్ ప్రో మోటార్ సైకిల్ కి పరశురాములు యొక్క గ్లామర్ బైక్ నెంబర్ ప్లేట్ ను బిగించి ఎవరికి అనుమానం రాకుండా తిరుగుచున్నాడని,తాను ఏర్పుల పరశురాములు, బోడ సాయిరాం లు ముగ్గురు పై నకరేకల్ లో9 కేసులు,సూర్యాపేట1కేసు, చౌటుప్పల్ 1కేసు, హయత్ నగర్3 కేసులు, వనస్థలిపురం 1కేసు, ఎల్బీనగర్ 5కేసులు, చైతన్యపురి1 కేసులున్నాయి. మిగతా రెండు మోటార్ సైకిల్ ల యొక్క వివరాలు తెలియనందున కేసు ఏరియాలలో 24మోటార్ సైకిల్ లను,హెూటల్ ల ముందు,బార్ షాప్ ల ముందు, ఇండ్ల ముందు పార్క్ చేసిన వాటిని పాత తాళం చెవి లతో లాక్ ఓపెన్ చేసి దొంగిలించి, వాటిలో కొన్నింటిని పరశురాములు, సాయిరాంలు 11 బైక్ లను వారికి తెలిసిన వారికి అమ్మేశారు, మిగతా13బైక్ లను నిర్మాణం లో వున్న పాలడుగు అశోక్ ఇంటి వెనుకాల వద్ద దాచిన వాహనాలతో పాటు వారి వద్ద నుండి మొత్తం24మోటార్ సైకిల్ లను నేరస్తుల నుండి స్వాదీన పరుచుకొని శు క్రవారం రిమాండ్ కు తరలించినట్లు ఎస్పీ పేర్కొన్నారు.ఈ దొంగతనాల కేసును నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి పర్యవేక్షణలో నకిరేకల్ సి.ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో పట్టుబడి చేసిన యస్.ఐ లచ్చి రెడ్డి,సిబ్బంది వెంకటేశ్వర్లు, శ్రీను, సురేష్,శ్రీకాంత్, వెంకటేశ్వర్లు ను జిల్లా యస్పీ అభినందించారు.



# మోసగిస్తున్న పాలకులపై పోరాటం

**ప్రజా పోరాటాల నిర్మాత రాచర్ల జయరామయ్య**

**కారేపల్లి, ఏప్రిల్04(జనంసాక్షి) :**

ప్రజలకు హామీలిచ్చి మోసం చేస్తున్న పాలకులపై అమరుల స్ఫూర్తితో పోరాటాలు సన్నద్ధం కావాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర అన్నారు. శుక్రవారం చీమలపాడుకు చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ప్రజాపోరాటాల నిర్మాత అమరజీవి రాచర్ల జయరామయ్య 29వ వర్ధంతి జరిగింది. జయరామయ్య స్తూపానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా జరిగిన సభలో కే.నరేంద్ర మాట్లాడుతూ చీమలపాడు ప్రాంతంలో పోడు, వ్యవసాయకూలీ, తునికాకు వంటి అనేక పోరాటాలకు రూపకల్పన చేసిన పోరాటాల నిర్మాతన జయరామయ్య అని కొనియాడారు. చేతి వృత్తిలో నిపుణతో పాటు ప్రజలను చైతన్యం చేయటంలో ఆయన చేసిన కృషి అమోఘమన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాల పేరిట యువతను, రైతు నల్లచట్టాలు, విద్యుత్ చట్టం పేరుతో రైతులను మోసగిస్తుందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి తీసిపోనట్టు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలు, 420 హామీలతో దగా చేసిందన్నారు. రైతు రుణమాఫీ కేవలం 40 శాతం పూర్తి చేసి అంతా అయిందని చెప్పుకోవటంతో రైతులను మోసం చేయటమేనన్నారు. రైతు భరోసా సరిగా అమలు కాక రైతులలో ఆశలు సన్నగిల్లి అగ్రహావేశాలు పెల్లుబిక్కుతున్నాయన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు రూ.2500, ఇందిరమ్మ భరోసాలకు జాడలేదన్నారు. మోసగిస్తున్న పాలకులపై అమరుల స్ఫూర్తి పోరాటాలు సన్నదం అవుదామన్నారు.ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు యనమనగండ్ల రవిబాబు, రాచబంటి పుల్లయ్య, అజ్మీర శోభన్ బాబు, మన్నెం బ్రహ్మయ్య, శేరు వెంకన్న, పోతురాజు చందర్‌రావు, శేరు లలితమ్మ, భారత లక్ష్మి, రాచర్ల రణధీర్, రాచర్ల నాగమణి, రాంబాబు, ప్రజానాట్యమండలి నాయకులు వాంకుడోత్ రామకోటి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ దుర్భిక్షం

**కెసిఆర్ హయాంలో వ్యవసాయం స్వర్ణయుగం**

**2017 నాటికి 40 లక్షల టన్నుల ధాన్యాన్ని అందించాం**

**విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ధ్వజం**



**నల్గొండ బ్యూరో,ఏప్రిల్ నాలుగు జనం సాక్షి**

తెలం గాణ రాష్ట్రంలో మళ్లీ దుర్భిక్షం వచ్చిందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై తీరు పై ధ్వజమెత్తారు.శు క్రవారం నల్ల గొండ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.రాష్ట్రంలో 2014 కంటే ముందు ఉన్న దుర్భిక్షం మళ్లీ వచ్చిందని ఆవేదన చెందారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలో కేసీఆర్ హయాంలో వ్యవసాయం స్వర్ణయుగంలా ఉండేదని 2017నాటికి 40 లక్షల టన్నుల ధాన్యాన్ని అందించినట్లు పేర్కొన్నా రు.దురదృష్టవశాత్తు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాలో ఇద్దరు మంత్రులు వున్నా సమీక్షలు లేవని విమర్శించారు.కాంగ్రెస్ పాలనలో ఒరిగింది శూన్యమని రైతులు హరిగోస తీస్తున్నారని మం డిపడ్డారు.కాంగ్రెస్ నాయకులు అన్ని రంగాలలో విఫలం చెందాలని విమర్శించారు.రైతులను అన్ని రకాలుగా మోసం చేశారని ధ్వజమె త్తారు.నేటికీ రుణమాఫీ కాలేదని, రైతు భరోసా రాలేదని,ధాన్యం కొ నుగొళ్లు లేవని,బోనస్ అందక రైతులు అప్పుల పాలయ్యారని ఆగ్ర హం వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా 30 శాతం కూడా రైతులకు రుణమాఫీ కాలేదని మంత్రులు కమిషన్లు తీసుకుంటూ దళారులకుఅమ్ముడుపోయారని ఆరోపించారు.నల్లగొండ జిల్లాలో ధాన్యానికి మద్దతు ధర రావడంలే దని, బిఆర్ఎస్ హయాంలో మిలన్ ల వద్ద ఉండి పర్యవేక్షణ చేస్తూ రైతులకు మద్దతు ధర అందించినట్లు గుర్తు చేశారు. నేడేమో మిల్ల ర్లు దళారుల వద్ద కమిషన్లు మంత్రులు కమిషన్లను తీసుకుంటూ రైతులను నట్టేట ముంచుతు దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.నల్లగొండ జిల్లాలో ఎక్కడ కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదని, బోనస్ అంశం బోగస్ అయిందనివిమర్శించారు.ఎవ్వరు ప్రశ్నిస్తే వారి పై కేస్ లు పెట్టి భయపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదని స్పష్టం చేశారు.గాల్లో హెలికాప్టర్ లలో తిరుగుతూ ఎంజాయ్ చేస్తున్నారు.ప్రజల సమస్యలు పట్టించు కోవడం లేదు. అధికారులు కూడా కాంగ్రెస్ కార్యకర్తల్లాగా మాట్లాడు తున్నారన్నారు.జిల్లా కలెక్టర్ నిబంధనలు ప్రకారం నడుచుకోవాలి.అంతే కానీ కాం గ్రెస్ కార్యకర్తలగా మాట్లాడొద్దని పేర్కొన్నారు.జిల్లా మంత్రి సోయి లేకుండా తిరుగుతున్నాడని, పోలీసులు కూడా అతి చేయొద్దని చ ట్టం ప్రకారంనడుచుకోవాలన్నారు.బిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెడితే ఊరుకోమని,అధికారులు నిబంధనల ప్రకారం నడు చుకోవాలి,ఇప్పటికైనా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని రైతు లను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో మాజీ జెడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి బిఆర్ఎస్ రాష్ట్ర,జిల్లా నాయకులు తండు సైదులు గౌడ్,రేగట్టే మల్లికార్జున్ రెడ్డి,నిరంజన్ వలి,బోనగిరి దేవేందర్,అయితగోనీ యాదయ్య,దీపవెంకటరెడ్డి,రావుల శ్రీనివాస్ రెడ్డి,జాఫర్అలీ,ప్రసన్నకుమార్, అవిటి కృష్ణ,కొండూరు సత్యనారా యణ,జమాల్ ఖాద్రి,మారగోని గణేష్ గౌడ్,తదితరులు పాల్గొ న్నారు.

# నారాయణ స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**

జిల్లా కేంద్రంలోని నారాయణ హైస్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన డిజీఎం దొంతిరెడ్డి వెంకటరమణారెడ్డి, ఏజీఎం గుత్తికొండ రమేష్ రెడ్డి మాట్లాడుతూ చిన్నారులు చిన్నతనం నుండే మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.తమ పాఠశాలలో విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యాబోధనను అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందజేశారు.ఈ వేడుకలలో చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పుష్పలత, శ్వేత, వైస్ ప్రిన్సిపాల్ వైష్ణవి, గీత, కల్పన, నాగరాజు, సుమన్, ఏఓ రహీముద్దీన్, కో ఆర్డినేటర్లు సింధు, ప్రమీల, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ కన్నం వైష్ణవి

**ఖమ్మం, ఏప్రిల్ 04 (జనంసాక్షి)**

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 46 డివిజన్ పరిధిలోని జూబ్లీపుర అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం సామూహిక అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కన్నం వైష్ణవి పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం ప్రభుత్వం అందిస్తుందని పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు అంగన్వాడి సిబ్బంది సహకరిస్తున్నారని వారి సేవలను కొనియాడారు. చిన్నపిల్లలకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని, బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు నాగలక్ష్మి సంధ్య, హెల్పర్స్ సత్యవతి జయలక్ష్మి స్థానిక మహిళలు చిట్టూరి శారద, కంకల సంధ్య బుంగ గురవమ్మ, మంగ



అలివేలు తదితరులు పాల్గొన్నారు.